


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కర్నూలు నంద్యాల

బుధవారం | 30 ఏప్రిల్ 2025 | పేజీలు 8




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసే సమయంలో లబ్ధిదారులతో మర్యాద పూర్వకంగా మెలగాలని, పింఛన్ పంపిణీ లో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా పింఛన్ పంపిణీ అధికారులను హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పెన్షన్ పంపిణీ పై ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా వచ్చిన ఫిర్యాదులపై సంబంధిత పెన్షన్ పంపిణీ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పింఛన్ అందించిన అధికారి ప్రవర్తన ఎలా ఉంది, మీరు పింఛన్ మిగతా 2లో

- ఆరోపణలు వచ్చిన వారిపై చర్యలు తప్పవు
- పింఛన్ పంపిణీ అధికారులను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

## పింఛన్ పంపిణీ లో అవినీతికి పాల్పడితే

# కఠిన చర్యలు



సమావేశంలో హాజరైన అధికారులు

### పారిశ్రామిక అభివృద్ధికి

# రైల్వే అనుసంధానం ఎంతో అవసరం

- ఢిల్లీలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన మంత్రి టీజీ.భరత్
- పారిశ్రామిక కారిడార్లలో రైల్వేలైన్ల అభివృద్ధి పై కేంద్ర మంత్రితో చర్చించిన మంత్రి టీజీ



కేంద్ర రైల్వే మంత్రికి వినతి రూపంలో సమస్యలు తెలియజేస్తున్న మంత్రి టీజీ భరత్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని ఇండస్ట్రియల్ కారిడార్ల అభివృద్ధి వేగంగా జరిగేందుకు పూర్తిగా సహకరించాలని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ కోరారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై టీజీ భరత్ చర్చించారు. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నోడ్స్ హైదరాబాద్-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద ఓర్వకల్ నోడ్, చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద కృష్ణ పట్నం నోడ్‌ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నోడ్‌లకు రైల్ కనెక్టివిటీ కోసం అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధిపై కేంద్ర మంత్రితో చర్చించి వినతి పత్రం అందచేశారు. ఓర్వకల్ నోడ్ కింద దూపాడు రైల్వే స్టేషన్ నుండి ఓర్వకల్ మీదుగా బేతంచర్ల వరకు కొత్త కార్డ్ రైల్వేలైన్ అభివృద్ధి, ఓర్వకల్ పారిశ్రామిక నోడ్ వరకు రైల్వే సైడింగ్ 53 కి.మీల అభివృద్ధి చేయాలని కోరారు. దీంతో పాటు కృష్ణపట్నం మిగతా 2లో

### నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ పై

# ప్రత్యేక దృష్టి సారించండి

**కర్నూలు, మేజర్ న్యూస్ బ్యూరో :** కర్నూలు నగరంలో పారిశుధ్యం నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా మున్సిపల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలపై మున్సిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కర్నూలు నగరంలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా ఉండడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పారిశుధ్యానికి సంబంధించి గతంలో చెత్త సేకరణ విధానం అమలు చేస్తున్న ఏజెన్సీ మిగతా 2లో



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

- ప్రజల్లో వ్యతిరేకత రాకుండా చూసుకోండి
- కె ఎం సీ అధికారులతో సమీక్షలో జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



సమావేశంలో హాజరైన కెఎంసి కమీషనర్, అధికారులు

# శ్రీశైలం జలాశయాన్ని సందర్శించిన ఎన్డిఎస్ఏ బృందం



శ్రీశైలం జలాశయాన్ని ఎన్డిస్ఏ బృందం పరిశీలిస్తున్న దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలం జలాశయాన్ని మంగళవారం నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఎన్డిఎస్ఏ బృందం పరిశీలించింది. నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ చైర్మన్ అనిల్ జైన్ నేతృత్వంలో డ్రిప్ ప్రాజెక్ట్ ప్రతినిధి నీతూ,సిడబ్ల్యుసి డిప్యూటీ డైరెక్టర్ ప్రభాత్ కుమార్,సిడబ్ల్యుసి చీఫ్ ఇంజనీర్ రాకేష్ కశ్యప్, ఎన్డిఎస్ఏ, రీజినల్ డైరెక్టర్ గిరిధర్, ఈఎంసి రత్నకుమార్ స్థానిక జలాశయం ఇంజనీర్లతో శ్రీశైలం ఆనకట్ట భద్రత పై 3 గంటల పాటు సమీక్ష నిర్వహించారు.పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శ్రీశైలం ఆనకట్ట స్థితి గతులను వివరించారు. 2009 వరదల వల్ల శ్రీశైలం ఆనకట్ట మిగతా 2లో

### చంపేసిన టెక్స్‌టైల్ పార్కుకు

# సీఎం చంద్రబాబు ప్రాణం పోశారు..!

- మే 1న సీఎం చేతులు మీదుగా టెక్స్‌టైల్స్ పార్క్ వర్చువల్ ప్రారంభోత్సవం
- ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం మెగా టెక్స్ టైల్స్ పార్కు ఏర్పాటు
- ఎమ్మిగనూరు ప్రాంత అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తాం
- ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి
- అధికారులతో కలిసి పార్క్ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

2లో



టెక్స్ టైల్ పార్క్ స్థలాన్ని అధికారులతో కలిసి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బీవీ

### ఏటిఎం దొంగలకు

# మూడేళ్ల జైలు శిక్ష



నిందితులను జైలుకు తరలిస్తున్న ఉలిందకొండ పోలీసులు

**కర్నూలు క్రైం, మేజర్ న్యూస్ :** నగర శివారులోని చిన్నటేకూరు వద్ద ఏటిఎం దొంగతనానికి పాల్పడ్డ

# పింఛన్ పంపిణీ లో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకునేటప్పుడు ఏదైనా అవినీతిని గమనించారా అని రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభిప్రాయ సేకరణ చేసిందని, ఇందులో గత 3,4 నెలల్లో ఎక్కువ ఫిర్యాదులు వచ్చిన పెన్షన్ పంపిణీ అధికారులను సమావేశానికి పిలిచామని తెలిపారు. 4000 మంది పెన్షన్ పంపిణీ అధికారులకు గాను 32 మందిపై మూడు సార్లు కంటే ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఇకపై ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవని, పెన్షన్ పంపిణీ చేసే అధికారులు జాగ్రత్తగా పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఐదు మంది సిబ్బంది మీద అవినీతికి పాల్పడినట్లు ఫిర్యాదులు వచ్చాయని, ప్రభుత్వం పేదలకు నెలకు 4000 రూపాయలు ఇస్తే అందులో నుంచి డబ్బు తీసుకోవడం చాలా ఘోరమైన పని అని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.. ఈ ఐదుగురి మీద విచారణ చేయాలని, డిఆర్‌డిఎ పిడి ని ఆదేశిస్తూ, అవినీతికి పాల్పడినట్లు రుజువైతే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఫిర్యాదులు ఎందుకు వచ్చాయని పెన్షన్ పంపిణీ అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు.. కొన్ని సమస్యల గురించి వారు వివరించగా, పెన్షన్ పంపిణీ సమయంలో మీకు వస్తున్న ఇబ్బందులను ఎంపీడీవోలకు వ్రాతపూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఎన్ఆర్ఈజీఎస్, వ్యవసాయ పనులకు వెళ్లే శ్రామికులకు ముందుగానే పెన్షన్ ఇచ్చే సమయాన్ని వారికి తెలియజేసి, వారికి పెన్షన్ పంపిణీ చేయాలని సూచించారు. అంతకుముందు జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, డి ఆర్ డి ఏ ప్రాజెక్టు డైరెక్టర్ రమణారెడ్డిలు మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 2 లక్షల 38 వేల పెన్షన్లను ప్రతినెల పంపిణీ చేస్తున్నామని, ఇందులో ఎటువంటి అవినీతికి అవకాశం లేకుండా పంపిణీ చేయాలని, ప్రజల మనసు గెలుచుకునే విధంగా పంపిణీ చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. సమావేశంలో డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, జెడ్పిసిఈఓ నాసర రెడ్డి, ఫిర్యాదులు వచ్చిన పెన్షన్ పంపిణీ అధికారులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక అభివృద్ధికి రైల్వే అనుసంధానం ఎంతో అవసరం

(మొదటి పేజీ తరువాయి)

రైల్వే స్టేషన్ నుండి ఓబులవారి పల్లె-కృష్ణపట్నం సెక్షన్ నుండి కృష్ణపట్నం పారిశ్రామిక నోడ్ వరకు రైల్వే సైడింగ్ 12కి.మీలు అభివృద్ధి చేయాలన్నారు. ఓర్వకల్ మరియు కృష్ణపట్నం నోడ్‌లను ఆధునిక మౌలిక సదుపాయాలతో పాటు ఇంటిగ్రేటెడ్ మల్టీ-మోడల్ లాజిస్టిక్స్ పార్కులతో స్థిరమైన పారిశ్రామిక పర్యావరణ వ్యవస్థలుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇవి అభివృద్ధి చెందితే 4లక్షలకుపైగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయని చెప్పారు. విదేశీ పెట్టుబడులతో సహా సుమారు రూ.55వేల కోట్ల పెట్టుబడులను ఆకర్షిస్తాయని అంచనా వేస్తున్నట్లు పేర్కొన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ ఎంతో ముఖ్యమని చెప్పారు. ఇది రాష్ట్రం యొక్క ఆర్థిక వృద్ధికి అత్యంత అవసరమన్నారు. ఎన్ఐసిడిఐటి ఫ్రేమ్‌వర్క్ కింద మూడు పారిశ్రామిక కారిడార్లలో మూడు నోట్లను అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వ మద్దతుతో ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. ప్రస్తుతం చెన్నై-బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ కింద కృష్ణపట్నం నోడ్ ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయ న్నారు. 73నెట్‌వర్క్ ప్లానింగ్ గ్రూప్ సమావేశంతో పాటు డిపిఐఐటీ సమావేశాల్లో రాష్ట్రంలోని అవసరమైన పారిశ్రామిక నోడ్‌లకు రైలు కనెక్టివిటీని అందించాలని సూచించిందని కేంద్ర మంత్రికి వివరించారు. ఓర్వకల్, కృష్ణపట్నం నోడ్‌లకు ప్రతిపాదిత రైల్వే సైడింగ్/లైన్ల అభివృద్ధిని చేపట్టడానికి ఏపి ప్రభుత్వ ప్రతిపాదనలను రైల్వే మంత్రిత్వ శాఖ వీలైనంత త్వరగా ఆమోదించేలా చూడాలని ఆయన కోరారు. ఈ నోడ్‌లకు రైలు కనెక్టివిటీని మెరుగుపరచడం వల్ల లాజిస్టిక్స్ పార్కులు, కార్గో టెర్మినల్స్, ఓడరేవులకు వస్తువులను తరలించేందుకు వీలుంటుందన్నారు.

# చంపేసిన టెక్స్‌టైల్ పార్కుకు సీఎం చంద్రబాబు ప్రాణం పోశారు..!



అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బివి ,ఆదోని జేసీ

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** గత వైసీపీ ప్రభుత్వం బీసీల మీద కక్ష కట్టి ఎమ్మిగనూరులో టెక్స్ టైల్ పార్క్ ప్రాజెక్టుని చంపేసింది. ఆ ప్రాజెక్టును తిరిగి సీఎం చంద్రబాబునాయుడు ప్రాణం పోశారు. మే 1వ తేదీన బనవాసి వద్ద 77 ఎకరాలలో సీఎం చేతుల మీదుగా వర్చువల్ పద్ధతిలో ప్రారంభోత్సవం చేయడం ఎంతో ఆనందించదగ్గ విషయం అని ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వరరెడ్డి అన్నారు. మంగళవారం ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగరాజు రావులతో కలిసి టెక్స్ టైల్ పార్క్ ప్రారంభోత్సవ స్థలాన్ని వారు పరిశీలించారు. అనంతరం ఆర్అండ్ బి అతిథి గృహంలో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబు, పాదయాత్ర సమయంలో మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మాటకు ఎమ్మిగనూరులో మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. 77 ఎకరాలలో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు ద్వారా చేనేత కార్మికులతో పాటు యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కొన్ని వేల మందికి లభిస్తాయన్నారు. త్వరలోనే డిపిఆర్ తయారు చేసి ఏపీఎస్సీ ద్వారా లేబెట్ మౌలిక వసతులు కోసం అడుగులు వేస్తుందన్నారు. ఈ ప్రాంతానికి పరిశ్రమ రావడంతో యువతకు, చేనేత కళాకారులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 10 నెలల కాలంలో ఇచ్చిన హామీలు అమలు చేసుకుంటూ వస్తున్నామని తెలిపారు. ఎమ్మిగనూరు అభ్యున్నతే తమ లక్ష్మన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ప్రభుత్వం కక్ష గడ్డి అనవసరంగా ఈ స్థలంలో పట్టాలు ఇచ్చారన్నారు. పశ్చిమ ప్రాంతానికి జీవనాడి అయిన ఆర్డీఎస్ ప్రాజెక్టుకు 1900 కోట్లు కేటాయిస్తే గత ప్రభుత్వం నాశనం చేసిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు శేషఫణి, శ్రీనివాసులు, కుమార స్వామి, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, టీడీపీ చేనేత నాయకులు బుగిడె నాగరాజు, కామర్తి మినప్ప, బండా నర్సప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు తనిఖీ..

**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని కోతికొండలో జరుగుచున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులను తుగ్గలి ఎంపీడీవో విశ్వమోహన్ మంగళవారము ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధి పనులలో పాల్గొన్న వారందరికీ పేరుపేరున మాస్టర్లు వేసి రానివారికి ఆబ్సెంట్‌ను వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం పనులలో అవినీతి అక్రమాలు జరిగితే సహించే ప్రసక్తే లేదన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం జాతీయ ఉపాధి హామీ పథకం పనులను చేయాలన్నారు. ప్రస్తుతం ఎండులు ఎక్కువగా ఉండడంతో కూలీలు ఉదయాన్నే వచ్చి పనులు చేసుకుని వెళ్లాలన్నారు. గ్రామాలలో వలసలు వెళ్లకుండా ప్రతి జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రామకృష్ణ, సీనియర్ మేటి నారాయణ కూలీలు పాల్గొన్నారు.



# స్థల వివాదాన్ని సామర్యంగా పరిష్కరించుకోవాలి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని బాబానగర్ కాలనీలో మసీదు పక్కన ఉన్న స్థల వివాదాన్ని ముస్లింలు సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోవెలకుంట్ల ఎస్ఐ మల్లికార్జునరెడ్డి ముస్లింలకు సూచించారు. ఏలాంటి వివాదాలు లేకుండా ముస్లిం పెద్దలు కూర్చోని సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ఇతరుల మాటలు నమ్మకుండా అప్రమత్తంగా ఉండి ఏలాంటి వివాదాలకు తావులేకుండా చూసుకోవాలన్నారు.



# నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించండి

(మొదటి పేజీ తరువాయి)

ముందుకురాలేదని మున్సిపల్ కమిషనర్ కలెక్టర్‌కి వివరించగా, నగరంలో చెత్త సేకరణకు ప్రత్యామ్నాయ విధానాన్ని అమలు చేసేలా ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గతంలో చెత్త సేకరణ చేసే 91 మంది ఆటో డ్రైవర్లకు లోన్ ద్వారా ఆటోలు ఇప్పించే విధంగా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తో మాట్లాడాలని కలెక్టర్ సూచించారు. తద్వారా వారికి ఉపాధి అవకాశం కల్పించడం తో పాటు నగరంలో పారిశుధ్యం కూడా మెరుగవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.ఏప్రిల్ 15 వ తేదీ నాటికి అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లలో నీరు సమృద్ధిగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, కాబట్టి నగరంలో నీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని కలెక్టర్ కర్నూల్ మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. నగరంలో త్రాగునీటి సరఫరా, పారిశుధ్యం సక్రమంగా అమలు చేస్తేనే మంచి పేరు వస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.జనరల్ ఫండ్స్, నేషనల్ క్లీన్ ఎయిర్ కార్యక్రమం, స్మార్ట్ సిటీ కార్పొరేషన్, ఐఐఐటి డిఎమ్, అమృత్ పథకాల ద్వారా జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా చేసి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ రోడ్ పనులను త్వరితగతిన పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి వివిధ విభాగాల అధికారులపై వ్యతిరేక వార్తలు వస్తున్నాయని, జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. సిబ్బందితో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి అధికారులు సక్రమంగా పని చేసేలా చూడాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ రవీంద్రబాబు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను గురించి వివరించారు.సమావేశంలో కర్నూలు నగరపాలక సంస్థ ఎస్ఈ రాజశేఖర్, ఎంహెచ్ఓ విశ్వేశ్వర రెడ్డి, సిటీ ప్లానర్, ఏఈ లు పాల్గొన్నారు.

# శ్రీశైలం జలాశయాన్ని సందర్శించిన ఎన్డిఎస్ఏ బృందం

(మొదటి పేజీ తరువాయి)



కుడి,ఎడమ వైపు కొండ చరియలు కొట్టుకొని పోవడంతో పాటు ప్లాంజ్ పుల్ గొయ్యి పెరిగిన విషయాన్ని ఆనకట్ట ఇంజనీర్లు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందానికి వివరించారు. సాయంత్రం ఎన్డిఎస్ ఏ బృందం ఆనకట్ట అప్రోచ్ రోడ్డు, ప్లాంజ్ పుల్ గొయ్యి,గ్యాలరీలోకి వెళ్లి బకెట్ పోర్షన్ దీవాటరింగ్ సిస్టం ను పరిశీలించారు.శ్రీశైలం ఆనకట్ట భద్రత,చేపట్టాల్సిన మరమ్మతులను ఎన్.డి.ఎస్.ఏ బృందం కేంద్ర జలవనరుల శాఖ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఇంజనీర్లు తెలిపారు.ఈ పర్యటనలో డ్రిప్ ప్రాజెక్ట్ ప్రతినిధి నీతూ,సిడబ్ల్యుసి డిప్యూటీ డైరె క్టర్ ప్రభాత్ కుమార్,సిడబ్ల్యుసి చీఫ్ ఇంజనీర్ రాకేష్ కశ్యప్,ఎన్డిఎస్ ఏ, రీజినల్ డైరెక్టర్ గిరిధర్,ఈఎంసి రత్నకుమార్,శ్రీశైలం ప్రాజెక్టు ఛీఫ్ ఇంజనీర్ కబీర్ బాష,ఎస్.ఈ శ్రీరామ చంద్రమూర్తి పాల్గొన్నారు.

# ఏటిఎం దొంగలకు మూడేళ్లు జైలు శిక్ష

(మొదటి పేజీ తరువాయి)

అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా సభ్యులు నలుగురు నిందితులకు మూడేళ్లు జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ.14వేలు జరిమాన విధించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జాతీయ రహదారి ఎన్‌హెచ్-44 చిన్నటేకూరు గ్రామంలో ఉన్న బ్యాంక్ ఆఫ్ బరోడా ఏటిఎం సెంటర్‌పై దొంగతనానికి పాల్పడిన హర్యానా రాష్ట్రానికి చెందిన నలుగురు నింధితులు సున్ని షాహిద్ ఖాన్, సున్ని ఇమ్రాన్ ఖాన్, మహమ్మద్ జంషాద్ ఖాన్, మహమ్మద్ షావ్కర్ ఖాన్‌లకు కర్నూలు స్పెషల్ మొబైల్ కోర్టు, ఎఫ్ఏసి స్పెషల్ జెఎఫ్‌సిఎం(పిఅండ్‌ఈ) కోర్టు జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ సరోజమ్మ మంగళవారం మూడేళ్ల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.14వేలు జరిమాన విధిస్తూ తీర్పును వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగిన ఏటిఎం దొంగతనానికి పాల్పడిన నలుగురు నింధితులను ఉలిందకొండ పోలీసులు సరైన సెక్షన్‌లతో మొబైల్ కోర్టు ద్వారా నెలన్నర లోపు సాక్ష్యాలను సేకరించి కోర్టులో ప్రవేశపెట్టి నింధితులకు శిక్ష పడేలా చేసిన ఏపిపి అనిల్ కుమార్, కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, రూరల్ సిఐ చంద్రబాబునాయుడు, ఉలిందకొండ ఎస్ఐ ధనుంజయ, కోర్టు కానిస్టేబుల్ మహేష్, శేఖర్‌లను ఎస్పీ అభినందించారు.

# రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూస్తాం

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండలంలోని తూడిచెర్ల గ్రామ రైతులు పంట పొలాలకు సాగునీరు అందడానికి తూము లేదని గతంలో నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య దృష్టికి సమస్యను తీసుకెళ్ళగా ఆ సమస్యపై సంబంధిత అధికారులతో ఆయన మాట్లాడి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. మంగళవారం సంబంధిత కెసి కెనాల్ ఎఇ వెంకటేశ్వర్లు తూడిచెర్ల గ్రామానికి వెళ్ళి పరిశీలించి రైతులకు ఎలాంటి సమస్య రాకుండా చూస్తామని రైతులకు సాగునీరు అందేలా చూస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు యాదవ్, టీడీపీ నాయకులు సురేష్ యాదవ్, మల్లిఖార్జున, వెంకటేశ్వర్లు, మత్స్య కార్మికుల నాయకుడు వెంకటేశ్వర్లు, ఎంఆర్‌పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక స్వాలంబనకు తోడ్పాటు అందించండి

**– జిల్లా కలెక్టర్ రాజకుమారి**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రోత్సహించి వారి ఆర్థిక స్వాలంబనకు తోడ్పాటు అందించాలని మెప్మా, మున్సిపల్ కమీషనర్లను జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో 2025–2026 ఆర్థిక సంవత్సర మహిళల వ్యవస్థాపకత కార్యాచరణ ప్రణాళికపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వాలంబనకు తోడ్పాటు నిచ్చి ప్రోత్సహించాలన్నారు. మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విధాలుగా చేయూత నిస్తోందన్నారు. జిల్లాలో హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్, ఫుడ్ సర్వీసెస్, రెంటల్ షాప్స్, సర్వీస్ సెక్టార్ కింద 334 యూనిట్లు ఏర్పాటు చేసే అవకాశం ఉందని తెలిపారు. ఇందులో జిల్లా కేటాయించిన 1747 యూనిట్ల నెలకొల్పనకు మెప్మా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. స్వయం సహాయ సంఘాల మహిళల ఉత్పత్తులను ఎప్పటికప్పుడు ఓఎన్డీసీ సైట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. నంద్యాల జిల్లా అంటే ఒక ప్రత్యేక గుర్తింపు ఉండే విధంగా అన్ని మున్సిపల్ ఏరియాల్లో మున్సిపల్, మెప్మా సహకారంతో కలంకారి క్లాత్ తెప్పించి మహిళలకు నైటీలు, పెట్టికోట్స్ శిక్షణ ఇవ్వడం ద్వారా ఎక్కువ శాతం మహిళలకు ఉపాధి పొందే అవకాశాలు ఉంటాయన్నారు. మెప్మా, తృప్తి క్యాంటీన్ సహకారంతో త్వరలో తృప్తి క్యాంటీన్‌ను కలెక్టరేట్, అన్ని మున్సిపల్ పరిధిలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా పారిశ్రామిక వేత్తలకు బ్యాంకర్లు రుణాలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ఓఎన్డీసి సైట్‌లో స్వయం సహాయక సంఘాల మహిళలు విక్రయించే 961 ఉత్పత్తులను కలెక్టర్ ఆన్‌లైన్‌లో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ నాగశివలీల, పరిశ్రమల శాఖ జీఎం జవహర్‌బాబు, మున్సిపల్ కమీషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సిహెచ్‌ఓలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**బండి ఆత్మకూరు రూరల్,మేజర్ న్యూస్ :** విలేజ్ హెల్త్ క్లినిక్లలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నారాయణపురం ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో పనిచేస్తున్న సిహెచ్ఓ లు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అసోసియేషన్ పిలుపుమేరకు బండి ఆత్మకూరు ,నారాయణపురం ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు చేస్తున్న నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా నారాయణ పురం ప్రభుత్వ ఆసుపత్రి పరిధిలో సిహెచ్ఓ లు యశోద, జ్యోతి, శృతి స్వర్ణకుమారి లు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు విలేజ్ హెల్త్ మినిస్టర్ ద్వారా చాలీచాలని జీవితంతో విధులు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వాలు మారుతున్న తమకు అందాల్సిన ఇన్సెంటివ్స్



కమ్యూనిటీ హెల్త్‌ఆఫీసర్లు నిరవధిక సమ్మె

లలో తీవ్ర జాప్యం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం తమని ఉద్యోగ భద్రత కల్పిస్తూ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులతో సమానంగా 23% ఉద్యోగ సవరణ జరగాలని వారు కోరారు. పెండింగ్ బకాయిలు చెల్లిస్తూ , భవనాల అద్దె బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**సంక్షోభంలో గ్రామీణ వైద్య సేవలు :** కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు సమ్మె బాట పట్టడంతో గ్రామీణ వైద్య సేవలు సంక్షోభంలో వెళ్లాయి. ప్రతి రోజు హెల్త్ క్లినిక్ ల ద్వారా గ్రామాల్లోని వృద్ధులు మహిళలు చిన్నపిల్లలకు ఉచితంగా వైద్య సేవలు లభించేవని,ప్రస్తుతం నిరవధిక సమ్మె వల్ల గ్రామస్థాయిలో వైద్య సేవలకు తీవ్ర ఆటంకం ఏర్పడింది. వృద్ధులకు, వివిధ రకాల జబ్బులతో బాధపడుతున్న రోగులతో పాటు ,షుగర్ ,బిపి వంటి వైద్య సేవలకు బ్రేకులు పడ్డాయి. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ విధానం కూడా కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల నిరవధిక సమ్మె వల్ల జిల్లావ్యాప్తంగా ఆటకెక్కే పరిస్థితి ఏర్పడింది. చిన్నచిన్న జబ్బులకు రోగాలకు వైద్య సేవలు గ్రామస్థాయిలోనే అందమని ప్రస్తుతం నిరోధిక సమ్మె వల్ల గ్రామస్థాయిలో వైద్య సేవలకు తీవ్ర ఆటంకం ఏర్పడడంతో ప్రభుత్వం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల డిమాండ్‌ను పరిష్కరించి గ్రామస్థాయిలో వైద్యసేవఅందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు రోగులు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



మృతిచెందిన వీరరాజు

**ఓర్వకల్లు, మేజం న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని హుస్సే నాపురం గ్రామంలోని జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. ఎస్ఐ తెలిపి న వివరాల మేరకు చింతలపల్లి వీరరాజు(46)మండలంలో గ్రీన్ కో సోలార్ పార్క్‌లో పనిచేస్తు కుశలాపురం జాతీయ రహ దారిపై సోమవారం రాత్రి 8.30గంటల సమయంలో రోడ్డు దాటుతుండగా కారు ఢీకొనడంతో తలకు తీవ్ర రక్తస్రావం కాగా చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడని తెలిపారు. విశాఖపట్నం గ్యాలరీ పేటకు చెందిన తిడ్డీ అప్పన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# కిశోర వికాసం సమ్మర్ స్పెషల్ క్యాంపెయిన్



సమావేశంలో మాట్లాడుతున్న ఐసిడిఎస్ అధికారి శాంత

**సంజామలమేజర్,న్యూస్:** సంజామల మండలము ఎంపిడిఒ సాల్మన్ గారి ఆధ్వర్యంలో కిషోర వికాసం సమ్మర్ స్పెషల్ కాంపైన్ కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శాంత సుగుణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. 15 నుండి 18 సంవత్సరాల పిల్లలను గ్రూపులు చేసి వారికి విలేజ్ కమిటీ ద్వార పిల్లలకు కౌమరదశ సాధికారత కోసం విద్య, ఆరోగ్యం, ఋతు పరిభ్రుభ్రత, పోషకాహారం, అక్రమ రవాణా, ఫోక్సో చట్టంపై , బాల్య వివాహాల చట్టం, ఆత్మరక్షణ, యోగా, మొదలైన వాటిపైన పిల్లలకు అవగాహన కల్పించడం జరుగుతుందని ఎంపిడిఒ సాల్మన్, సూపర్‌వైజర్ శాంత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.ఒ విజయ్ కుమార్ రెడ్డి, ఈ.ఒ.ఆర్డీ రాధికా, అంగన్‌వాడి, ఆశా, ఎ.ఎన్.ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీ

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** కోవెలకుంట్లలోని జమ్ములమడుగు సర్కిల్ వద్ద మంగళవారం ఎస్ఐ మల్లికార్జునరెడ్డి, సిబ్బంది వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో నంబర్ ప్లేట్లు లేని వాహనాలు, లైసెన్స్, ఇన్సూరెన్స్ లేని వాహనాలను గుర్తించి జరిమానా విధించినట్లు ఎస్ఐ తెలిపారు. అక్రమ వాహనాలు నడిపినా, నంబరు ప్లేట్లు లేని వాహనాలు నడిపినా సీజ్ చేస్తామని అన్నారు. వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు నిబంధనలు పాటించాలని



అన్నారు. నిబంధనలను అతిక్రమిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

# ఉగ్రవాదుల దాడికి నిరసనగా కర్నూల్ స్కేటర్స్ ర్యాలీ




ర్యాలీలో పాల్గొన్న క్రీడాకారులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** కాశ్మీర్‌లోని పహల్గామ్ పర్యాటకులపై ఉగ్రవాదుల దాడికి నిరసనగా మంగళవారం కర్నూలు జిల్లా రోలర్ స్కేటింగ్ సంఘం ఆద్వర్యంలో స్కేటింగ్ క్రీడాకారులు ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల దాడికి నిరసనగా స్థానిక ఔట్‌డోర్ స్టేడియం స్కేటింగ్ రింక్ నుంచి ఎస్‌పిజి చర్చ్, కోట్ల సర్కిల్, కిడ్స్ వరల్డ్ నుండి రాజ్‌విహార్ మీదుగా కలెక్టరేట్ వరకు స్కేటింగ్ స్కేటింగ్ క్రీడాకారులు 5కి.మీల పాటు ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల అణచివేతకు ప్రభుత్వం చేస్తున్న పోరుకు క్రీడాకారులు సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కేటింగ్ అసోసియేషన్ కార్యదర్శి అబూబకర్, సిఈఓ పి సునీల్ కుమార్, శిరీష్ బాబు, కోచ్‌లు రాజావర్ధన్, శామ్యూల్ రెనాల్డ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# రీసర్వే పనులు పకడ్బందీగా చేపట్టాలి



మాట్లాడుతున్న ఆర్డీఓ సందీప్ కుమార్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** మండలంలోని గ్రామాల్లో చేపట్టిన రీసర్వే పనులను పకడ్బందీగా నిర్వహించాలని కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పూడిచెర్ల గ్రామంలో రీసర్వే పనులను పరిశీలించి అధికారులతో మాట్లాడుతూ గ్రామంలో ఏ సర్వే జరుగుతున్నా పొలాల దగ్గరకు వెళ్లి రైతుల రికార్డులను పరిశీలించాలని, అలాగే రైతులు రీసర్వే సమయంలో అందుబాటులో ఉండి సర్వే పనులకు, అధికారులకు సహకరించాలని తెలిపారు. నిర్దేశించిన సమయానికి సర్వే పనులు పూర్తి చేయాలని సర్వే సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో డివిజనల్ సర్వే అధికారి సుబ్బారెడ్డి, మండల తహశీల్దార్ విద్యాసాగర్, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ షర్మిలారెడ్డి, మండల సర్వేయర్ శంకర్ మాణిక్యం, విఆర్ఓ నాగరాజు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

# తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆందోళన



నిరసన చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యలు పరిష్కరించాలని వారు కర్నూలులో సమ్మెబాట పట్టారు. నగరంలోని ధర్నా చౌక్ వద్ద ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో మంగళవారం ఆందోళన చేశారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనల ప్రకారం ఉద్యోగ భద్రత కల్పించాలని వారు కోరారు. ఎన్‌హెచ్‌యం ఉద్యోగులతో సమానంగా 23శాతం వేతనం సవరణ చేయాలన్నారు. ఈపిఎస్ఓ పునరుద్ధరించి క్లినికల్ అద్దె బకాయిలు చెల్లించాలన్నారు. కమ్యూనిటీ ఆఫీసర్స్‌కు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చందన, నాగరాజు, కార్తీక్, మీన, నమ్రత తదితరులు పాల్గొన్నారు.

# తోటి మిత్రుడి కుటుంబాలకు అండగా నిలిచిన స్నేహితులు



మిత్రుడి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందిస్తున్న తోటి మిత్రులు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్:** వీరు 20 ఏళ్ళక్రితం 2003–2004 సంవత్సరంలో పదవ తరగతి కలిసి చదువుకున్న స్నేహితులు. ఇప్పటికి వారి స్నేహం పది మందికి స్ఫూర్తిదాయకమే. వివరాలలోకి వెళితే నంద్యాల జిల్లా, డోన్ మండలం, చిన్నమల్కాపురం గ్రామ జిల్లా పరిషత్ హైస్కూల్ నందు 2003–2004 సంవత్సరంలో పదవ తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు తమతోటి మిత్రులైనటువంటి, ఇటీవల కాలంలో రోడ్డు ప్రమా దంలో మరణించిన కమలాపురం గ్రామానికి చెందిన షేక్షావలి కుటుంబానికి రూ.25వేలు, అదేవిధంగా పెద్ద మల్కాపురం గ్రామానికి చెందిన తోటి మిత్రుడు బాబయ్య కొంతకాలం క్రితం అనారోగ్యంతో మరణించగా అతని కుటుంబానికి రూ.26వేలను మంగళవారం ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. స్నేహం అంటే సంతోషంలో ఉన్నప్పుడు మాత్రమే కాదు ఆపదలో ఉన్నప్పుడు కూడా అండగా నిలవడమే నిజమైన స్నేహం అని, తమ స్నేహితుల కుటుంబాలకు అండగా నిలిచిన షేక్షావలి, బాబయ్య స్నేహితులను కమలాపురం, పెద్దమల్కాపురం గ్రామ పెద్దలు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కట్టెల వెంకటేశ్వర్లు, హుస్సేన్‌భాషా, మహేష్, కిషోర్, జనార్ధన్, రామ్మోహన్, చంద్రశేఖర్‌రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

# గిరిజన గూడెంలను అన్ని విధాల అభివృద్ధి చేస్తాం

## – ఎంపీ బైరెడ్డి శబరి



విద్యుత్ సరఫరాను ప్రారంభిస్తున్న ఎంపీ

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో గిరిజన గూడెంలను మౌళిక సదుపాయాలు కల్పించి అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని నంద్యాల ఎంపీ, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం కొత్తపల్లి మండలం లోని జానాల గూడెం, బలపాలతిప్పా, సిద్ధే శ్వరం చెంచు గూడెంలకు విద్యుత్ సరఫరాను ప్రారంభించి వీధి దీపాలు వెలిగించారు. ముందుగా సంగమేశ్వరం, కొలనుభారతి పుణ్య క్షేత్రాలలో పూజలు నిర్వహించారు. అనంతరం జానాలగూడెంలో నిర్వహించిన ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన కార్యక్రమం లో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీ శబరి మాట్లాడుతూ 45 ఏళ్ళ కాలంలో ఈ గూడెంలకు పాలకుల నిర్లక్ష్యంతో విద్యుత్ లేక, మౌళిక సదుపాయాలకు నోచుకోక ఇబ్బందులు పడినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రధానమంత్రి నరేంద్రమోడీ సహకారంతో కేంద్ర నిధులను దాదాపు రూ.1.06 కోట్లు వెచ్చించి మూడు గూడెంలకు 7 కిలోమీటర్ల మేర విద్యుత్ స్థంబాలు వేయించినట్లు తెలిపారు. మొత్తం 285 విద్యుత్ స్థంబాలు వేయించి, 4 ట్రాన్స్‌ఫార్మర్లను బిగించి ఈ గూడెంలకు విద్యుత్ సరఫరా చేయించినట్లు తెలిపారు. అంతే కాకుండా ఈ గూడెంలకు పక్కా గృహాలు, రహదారులు మంజూరు చేయిస్తామని తెలిపారు. నల్లమల ప్రాంతానికి సమీపంలో జీవిస్తున్న ఈ అడవి బిడ్డలకు అండగా ఉంటానని అన్నారు. రాష్ట్రపతి ఒక గిరిజన మహిళ అని, ఆమెను ఆదర్శంగా తీసుకొని గిరిజన విద్యార్థులు మంచి ఉన్నత విద్యను అభ్యసించాలని అన్నారు. గిరిజనుల విద్య కోసం ఆత్మకూరు, కొత్తపల్లి మండలాలకు ఏకలవ్య పాఠశాలకు ప్రతిపాదనలు చేశామని గుర్తు చేశారు. ప్రధాన మంత్రి జన్‌ధన్ పథకం కింద ప్రతి గిరిజనులకు పక్కా గృహాలు మంజూరు చేయిస్తామని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఈ ప్రాంత అభివృద్ధి తాను ఎప్పుడూ ముందుంటానని అన్నారు. ఈ గిరిజన గూడెంలలో ఒక హెల్త్ కేర్ సెంటర్ కూడా నిర్మించి ఉచిత వైద్యం అందిస్తామని అన్నారు. ఎన్‌ఆర్‌ఈజీసీ పథకం కింద ఉపాధి పనులు కల్పించేలా చర్యలు తీసుకుంటామని



కొలను భారతిలో అమ్మవారి ఫోటోను అందజేస్తున్న నాయకులు

అన్నారు. ఈ ప్రాంతంలో నెలకొన్న సమస్య లపై ప్రత్యేక దృష్టి కేటాయించనున్నట్లు తెలిపారు. ఈ మూడు గూడెంలకు పొలం ఉన్నా నిరుపయోగంగా మారిందని, నీటి మునక పొలాల సమస్యను, కృష్ణా నదిలో ఇంజన్ బోట్ల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం లింగాపురంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎస్ఈ సుధాకర్‌రావు, ఆర్‌డీవో నాగజ్యోతి, ట్రాన్స్‌కో డీఈ జయశంకర్, ఏడీఏ రామసుబ్రహ్మణ్యం, తహసీల్దార్ ఉమారాణి, ఎంపీడీవో మేరీ, జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర సీవిల్ సప్లై డైరెక్టర్ మహేష్‌నాయుడు, రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కాకరవాడ చిన్న వెంకటస్వామి, మాజీ జడ్పీటీసీ నాగేశ్వం రావు, మండల నాయకులు రామచంద్రారెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, రామసుబ్బారెడ్డి, నాగశేషులు, శివారెడ్డి, పుల్లారెడ్డి, షఫీవుల్లా, రాజు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశసేవలో కోసిగి సైనికులు

- దేశ సరిహద్దులో దేశానికి కోసిగివాసులు కాపలా..
- ఒకే గ్రామం ఆరుమంది సైనికులు
- యుద్ధానికి సిద్ధమంటున్న కోసిగి సైనికులు
- కోసిగి పేరును దేశ సరిహద్దులో చాటుతాం
- పుణ్యభూమి రుణం తీర్చుకుంటాం



విధులు కొనసాగిస్తున్న కోసిగి సైనికులు

**కోసిగి మేజర్ న్యూస్:** మారుమూల గ్రామ మైన కోసిగి మండలంలోని జంపాపురం గ్రామానికి చెందిన యువకులు దేశ సరిహద్దుల్లో దేశంకొరకు కాపలాగా ఉంటూ దేశసేవ చేస్తూ కోసిగి పేరు ప్రతిష్టలను తీసుకురావడం జరుగుతుంది. ఒకే గ్రామం నుండి 6మంది సైనికులు వివిధ రాష్ట్రాలలో భారత్ జవాన్లుగా ఉంటూ దేశసేవ చేస్తున్నారు. జంపాపురం గ్రామానికి చెందిన బసవరాజు, నరసింహారెడ్డి, తిరుమలరెడ్డి, రాజేష్, కోసిగయ్య, రఘు ఈ ఆరుగురు వివిధ రాష్ట్రాల సరిహద్దుల్లో కాపలాగా ఉంటూ విధులు కొనసాగిస్తున్నారు. ఇటీవల జరిగిన ఉగ్రవాదుల దాడుల వల్ల పాకిస్తాన్‌పై యుద్ధం చేయడానికి సిద్దంగా ఉన్నామని వారు తెలిపారు. ప్రస్తుతం బసవరాజు అస్సాం రాష్ట్రంలో, నరసింహారెడ్డి పంజాబ్, తిరుమలరెడ్డి కేరళ, రాజేష్ మద్యప్రదేశ్, కోసిగయ్య త్రిపుర, రఘు ముంబై వంటి ప్రదేశాలలో విధులు కొనసాగిస్తున్నారు. భారతదేశం యుద్ధం ప్రకటిస్తే యుద్ధానికి సిద్దమే అంటున్న మన కోసిగి సైనికులు పుణ్యభూమిలో పుట్టిన రుణం తీర్చుకుంటామని అలాగే దేశసేవచేసి కోసిగి పేరును దేశసరిహద్దులో చాటేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. ఒకే గ్రామం నుండి ఆరుగురు సైనికులు విధులు కొనసాగిస్తుండడంతో కోసిగి మండల యువకులకు ఆదర్శంగా నిలిచారు. ప్రతి యువకుడు వారిని ఆదర్శంగా తీసుకొని దేశసేవ చేయడానికి భారత సైనికులుగా కష్టపడి దేశానికి సేవచేయాలని ఆ జవాన్‌లు యువతకు సూచిస్తున్నారు. ఇలాంటి సేవ ఎన్ని జన్మలెత్తినా.. రాదని ఆ అవకాశం మాకు వచ్చిందని దేశానికి సేవ చేసి గ్రామానికి, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకొస్తామన్నారు.

# విపత్తులపై అప్రమత్తంగా ఉండాలి

**కోవెలకుంట్ల, మేజర్‌న్యూస్ :** గ్రామాలలో విపత్తులపై అప్రమత్తంగా ఉండాలని కోవెలకుంట్ల తహసీల్దార్ పవన్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో వరప్రసాదరావు సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం జాతీయ విపత్తులపై మండల స్థాయి అధికారులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఏవైనా విపత్తులు జరిగితే వెంటనే ప్రజలను అప్రమత్తం చేయడంతో పాటు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు సూచించారు. గ్రామాలలో వీటిపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.



అవగాహన కల్పిస్తున్న అధికారులు

# మూడు నెలలుగా అందని ఉపాధి వేతనాలు



వేతనాలు ఇవ్వండని కోరుతున్న మహిళా కూలీలు

**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** మండలంలో గత నాలుగు నెలలుగా ఉపాధి హామీ పథకం ద్వారా పనులు ప్రారంభమయ్యాయి. అయితే కొన్ని గ్రామాలలో మాత్రమే ఈ పనులు కొనసాగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపడుతున్న ఈ పనులకు వెళ్ళే కూలీలకు కొన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పించింది. వాటిలో జాబ్ కార్డు పొందడం, కనీస వేతనాలు, పని చేసే రోజులకు కూలీ డబ్బులు, ఆరోగ్య భీమా, ప్రమాద భీమా, పనికోరే హక్కు, కూలీలకు పని స్థలం కేటాయించటం, త్రాగు నీరు ఏర్పాటు, ఏండ వేడిమి, వడదెబ్బ బారీన పడకుండ వారికి సౌకర్యం కల్పించడం. అయితే మండలంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులు ఇందుకు విరుద్ధంగా కొనసాగుతున్నాయి.మద్దూరు గ్రామంలో నిర్వహిస్తున్న పనులకు సంబంధించి కూలీలకు త్రాగనీటి సౌకర్యం చేపట్టలేదు. కూలీలే ఇంటి నుండి ప్లాస్టిక్ బాటిళ్ళలో నీరు వెంట తెచ్చుకుంటున్నారు. వారు సేద దీరటానికి గుడారాల ఏర్పాటు సౌకర్యం లేదు. వారికి కావలసిన పనిముట్లు సరఫరా చేయడం లేదు. అదే విధంగా వడ దెబ్బ బారి నుండి రక్షించుకోవటానికి, కొద్ది సేపు సేద దీరటానికి గుడారాల సౌకర్యం కూడా ఏర్పాటు చేయలేదు. సరే ఈ సౌకర్యాలు ఏమీ లేక పోయిన పర్వాలేదు ఏదో పనికి వెళితే కూలీ డబ్బులు వస్తాయనే ఆశతో 3 నెలల నుండి పనికి వెళితే ఆ కూలీ డబ్బులు కూడా రాలేదని ఆ గ్రామానికి చెందిన కూలీలు నాగమణి, సావిత్రి. వెంకట లక్ష్మమ్మలు ఆవేదన చెందుతున్నారు. అధికారులు మాత్రం కూలీ డబ్బులు ప్రతి నెల మంజూరౌతున్నాయని,టెక్నికల్ సమస్యల వల్ల వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం ఆలస్యం అవుతుందంటున్నారని కూలీలు తెలుపుతున్నారు. ఏదీ ఏమైన కూలీ డబ్బులు త్వరగా అందేలా చర్యలు చేపట్టాలని వారు అధికారులను కోరుతున్నారు.

# అంబేద్కర్‌ను ఎన్నికల్లో ఓడించిన కాంగ్రెస్

## – పార్లమెంట్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన బీజేపీ

## – నంద్యాల బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు



సమావేశంలో మాట్లాడుతున్న అభిరుచి మధు



సమావేశానికి హాజరైన కార్యకర్తలు

**నంద్యాల నూనెపల్లె, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌ను అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యక్ష ఎన్నికల్లో కమ్యూనిస్టుల తో చేతులు కలిపి ఓడించిందని నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు అన్నారు. బీజేపీ రాష్ట్ర కమిటి ఆదేశాల మేరకు అభిరుచి మధు అధ్యక్షతన డా. బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం నంద్యాలలో నిర్వహించారు. ఒక పంక్షన్ హాల్‌లో మేధావుల సదస్సును ఏర్పాటు చేశారు. సదస్సుకు బీజేపీ రాష్ట్ర శాఖనుంచి ముఖ్య అతిథులుగా నాగోతు రమేష్ నాయుడు, పోతుకుంట రమేష్ నాయుడులు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఢిల్లీలో ఆయన స్మారకార్థం పార్లమెంట్‌లో నిలువెత్తు విగ్రహాన్ని ఆవిష్కరించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆయనను గుర్తించపోగా స్మారకార్థం ఆర అడుగుల స్థలాన్ని కేటాయించలేదన్నారు. కాంగ్రెస్ కుటిల మనస్తత్వానికి ఇది నిదర్శనమన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న రావడానికి బీజేపీ కృషి చేసిందన్నారు. అభిరుచి మధు మాట్లాడుతూ అంబేద్కర్ మేధావి అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం ఇప్పటికి అమలు అవుతుందన్నారు. ఆయన సేవలను గుర్తించిన బీజేపీ ప్రభుత్వం సముచిత స్థానాన్ని కల్పించిందన్నారు. ప్రతి ఒక్కరికి ఆయన ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో జయంతి వేడుకల కన్వీనర్ లింగన్న, కో కన్వీనర్ మేడా మురళీధర్, ఇంటి ఆదినారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు కశెట్టి కృష్ణమూర్తి, జాతీయ మైనార్టీ మోర్చ కార్యవర్గ సభ్యురాలు మోమిన్ షబానా, న్యాయవాది బాబురావు, బివి సుబ్బారెడ్డి, సందు వెంకట రమణ, శివకృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జూదం ఆడితే కఠిన చర్యలు తప్పవు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్.ఐ రమణయ్య

**సంజామలమేజర్,న్యూస్:** గ్రామాలలో యువత జూదం ఆడి బంగారు భవిష్యత్తు పాడు చేసుకోకూడదని జూదం ఆడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ రమణయ్య అన్నారు. సంజామల మండల పరిధిలోని ఆకుమళ్ల గ్రామ ప్రజలతో ఎస్.ఐ రమణయ్య మాట్లాడుతూ గ్రామాలలో అల్లర్లకు పాల్పడి సమస్యలు సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ హెచ్చరించారు. అల్లర్లకు పాల్పడకుండా ప్రశాంతమైన వాతావరణంలో జీవించాలని అన్నారు. క్రికెట్ బెట్టింగ్ , మట్కా, పేకాట తదితర జూదములకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఇంప్లిమెంటేషన్, మానిటరింగ్ చేయండి

**– ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు**



సమావేశంలో మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డా.కె వెంకటేశ్వర్లు



పాల్గొన్న ఆయా విభాగాల హెచ్ఓడిలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** ఓపి, ఐపి, డిశ్చార్జ్ అన్ని డేటాను ఈ హాస్పిటల్‌లో ఇంప్లిమెంటేషన్ మరియు మానిటరింగ్ చేయాలని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు హెచ్ఓడి లను ఆదేశించారు. మంగళవారం ప్రభుత్వ వైద్యశాల ధన్వంతరి హాల్‌లో వివిధ విభాగాల హెచ్ఓడిలతో ఐవిఆర్ఎస్, ఎన్‌టిఆర్ వైద్య సేవ, ఈ హాస్పిటల్ పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌డిఆర్ వైద్య సేవకు సంబంధించిన పెంచిన నెల వారి కేసులను వారికి ఇచ్చిన టార్గెట్‌లను అధిగమించి వాటి అనుగుణంగా సేవలను ఇంప్రూవ్ చేసుకోవాలని సూచించారు. ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది పేషెంట్స్‌కు అందుబాటులో ఉండి ఆయా విభాగాలలో వైద్యులు, వైద్య సిబ్బంది సమయపాలన పాటించి పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. క్యాజెవాల్టీ పేషెంట్లు వెంటనే అడ్మిషన్ అయ్యేవిధంగా చూసుకుని వారిని ఆయా విభాగాలకు షిఫ్ట్ అయ్యేవిధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా చిట్టి నరసమ్మ, డిప్యూటీ సూపరింటెండెంట్ డా.శ్రీరాములు, డా. సీతారామయ్య, హెచ్ఓడిలు డాక్టర్ హరి చరణ్, డా. శ్రీనివాసులు, డా. లక్ష్మీబాయి, డా. మాధవి శ్యామల, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా. శివబాల నగాంజన్, డా. కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, దేశభక్తిని పెంచేది ఎన్‌సిసి



దేశభక్తి గురించి విద్యార్థినులకు వివరిస్తున్న కల్నల్ అలోక్ త్రిపాఠి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో మంగళవారం యాన్యువల్ ట్రైనింగ్ క్యాంపు సందర్భంగా కర్నూలు ఎన్‌సిసి గ్రూపు కమాండర్ కల్నల్ అలోక్ త్రిపాఠి సందర్శించారు. ఈకార్యక్రమం రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. కల్నల్ అలోక్ త్రిపాఠి మాట్లాడుతూ ఎన్‌సిసి క్యాడెట్స్ క్రమశిక్షణకు మారుపేరుగా నిలవాలన్నారు. ఎన్‌సిసి శిక్షణలో ఎన్నో విషయాలు నేర్చుకుంటారని ముఖ్యంగా వ్యక్తిత్వ నిర్మాణంలో ప్రయోజనం పొందుతారని మానసిక శారీరక దారుఢ్యాన్ని పొందుతారని ఆత్మవిశ్వాసాన్ని అనుకూల మానసిక దృక్పథాన్ని ఏర్పర్చుకుంటారని దేశాన్ని సమాజాన్ని ఉన్నతమైన దృష్టితో చూసే గొప్ప నైపుణ్య లక్షణాలు ఏర్పడతాయని అన్నారు. జూన్ మాసంలో కర్నూలు 9వ బెటాలియన్ గర్ల్స్ విభాగం వారి ఆధ్వర్యంలో జరుగబోయే యాన్యువల్ శిక్షణ కోసం దాదాపు 20రోజులు క్యాంపు నిర్వహణకు రామకృష్ణ కళాశాల క్యాంపస్ హాస్టళ్లు వసతి శిక్షణకు నిర్వహణకు అన్ని ధసదుపాయాలు కలిగిస్తున్న రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణారెడ్డిని అభినందించారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో ఎన్‌సిసి బాయ్స్, గర్ల్స్‌కు ప్రత్యేక విభాగాలు ఉన్నాయని అన్నారు. ఎన్‌సిసిలో యువత అభివృద్ధి ఉద్యమం, దేశ నిర్మాణానికి అపారమైన సామర్థ్యాన్ని అంకితభావం, నిబద్ధత వారి సర్వతోముఖాభివృద్ధికి ఎన్నో అవకాశాలను ఎన్‌సిసి కలిగిస్తుందన్నారు. కళాశాల ఎన్‌సిసి అధికారులు డాక్టర్ లలితాసరస్వతి, కేర్ టేకర్ అధికారి లక్ష్మీదుర్గ, కళాశాల అధ్యాపకులు ఎన్‌సిసి కేడట్స్ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# నందికొట్కూరులో కుక్కలను ఏరి పారేస్తా.. గిత్త

- పట్టణంలో డివైడర్ ఏర్పాటు చేస్తాం..
- జంతు వధశాలకు స్థలం కేటాయించండి..
- మున్సిపల్ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్
- కుక్కల బెడద సమస్యను పరిష్కరించాలి
- మున్సిపల్ కౌన్సిలర్ అబ్దుల్ రావూఫ్



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణంలో కుక్కల బెడద ఎక్కువ ఉందని వాటిని తరలించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ అబ్దుల్ రావుఫ్ అధికారులు మరియు ఎమ్మెల్యే దృష్టికి తీసుక పోవడంతో స్పందించిన ఎమ్మెల్యే గిత్త జయసూర్య త్వరలో కుక్కలను ఏరి పారేస్తానంటూ గట్టిగా సమాధానం ఇచ్చారు. మంగళవారం స్థానిక జై కిసాన్ పార్కులో మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నందికొట్కూరు పట్టణాన్ని సుందరమైన పట్టణంగా అభివృద్ధి చేస్తామన్నారు. 2017లో పట్టణంలో రోడ్డు విస్తరణ జరిగిందని అంతేగాక పట్టణంలో పైపులైన్ పోతే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని వాటిని దృష్టిలో ఉంచుకొని ముచ్చుమర్రి నుంచి ఓర్వకల్లు విమానాశ్రయం వరకు చేపట్టిన పైపులైన్ పనులను పట్టణంలో కాకుండా బ్రాహ్మంగారి మఠం నుంచి ఎబియం పాలెం, సియస్ఐ పాలెం మీదుగా బయట తీసుకెళ్లాలని కంపెనీ ప్రతినిధులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే వ్యవసాయ మార్కెట్ యార్డ్ నుంచి ఆత్మకూరు రోడ్డులోని జమ్మిచెట్టు వరకు డివైడర్ ఏర్పాటు చేయడమే తన అకాంక్ష అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మున్సిపాలిటీలో ఒక నగరవనం ఏర్పాటుకు ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. నగరవనం కోసం స్థలసేకరణ చేసి ప్రణాళికలు సిద్ధం చేయాలని కమీషనర్ బేబీ ని ఆదేశించారు. పట్టణాన్ని అభివృద్ధిలో ఆదర్శం గా అభివృద్ధి చేస్తామన్నారు.కలిసికట్టుగా ఉంటూ సమస్యలు పరిష్కరించుకుందామని సలహా ఇచ్చారు. పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం 15 నూతన తాగునీటి బోర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పట్టణంలో కుక్కల బెడద ఎక్కువ ఉందని వాటిని తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ రావుఫ్ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. పట్టణంలోని జంతు వధశాలకు స్థలం కేటాయించాలని, తాగునీటి సరఫరా కోసం ట్రాక్టర్లు ఏర్పాటు చేసి నీటి సమస్య పరిష్కారించాలని కౌన్సిలర్ జాకీర్ హుసేన్ సమస్యలు లేవనేత్తారు.ప్రభుత్వ స్థలాలకు పన్ను ఎలా వేస్తారని చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు. పట్టణంలోని కర్నూలు రోడ్డు బైరెడ్డి నగర్ లో ఆశా వర్కర్, ఆర్టీసీ డ్రైవర్ కు పట్టలేకపోయినా ప్రభుత్వ స్థలానికి ఆర్ ఐ పన్ను వేయడంపై చైర్మన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.బైరెడ్డి నగర్ లో 599, 595 సర్వే నంబరు లో దాదాపు 62 మంది 15ఏళ్లుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు.వారికీ ఇప్పటి వరకు పట్టాలు ఇవ్వలేదు. మరి వాటికి కూడా పన్నులు వేయవచ్చు కదా అని ప్రశ్నించారు. తప్పుడు ధ్రువపత్రాలు చూసి పన్నులు ఎలా వేస్తారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే స్పందించి విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తహాశీల్దార్ శ్రీనివాసులు, వైస్ చైర్మన్ రబ్బానీ, కౌన్సిలర్లు చిన్నరాజు, భాస్కర్ రెడ్డి, నాయబ్, చాంద్ బాష, కృష్ణవేణి, రాధిక, రేష్మ, విజయలక్ష్మి, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి



శిక్షణ తీసుకుంటున్న మహిళలతో పిడి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం ద్వారా ప్రభుత్వం చే బిసి స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా అందిస్తున్న టైలరింగ్, మగ్గం వర్క్ శిక్షణలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ వైపి రమణారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల మహిళా సమాఖ్య కేంద్రంలో మహిళలకు నేర్పిస్తున్న మగ్గం వర్క్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సమాఖ్య గౌరవ సలహాదారులు భారతమ్మ, మగ్గం వర్క్ నేర్పించడానికి పచ్చిమ బెంగాల్ నుంచి శిక్షణ అధ్యాపకులను తీసుకురావడం జరిగిందని, 33మంది మగ్గం వర్క్ శిక్షణ పొందుతున్నారని తెలిపారు. ఖర్చుతో కూడుకున్న శిక్షణ కాబట్టి మహిళలు శ్రద్ధతో నేర్చుకోవాలని సూచించారు. అనంతరం హుస్సేనాపురంలో కెనరా బ్యాంక్ ఆద్వర్యంలో మహిళలకు నేర్పిస్తున్న టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. మహిళా సంఘాలలో ఉన్న 35మందికి నెలరోజుల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఒక నెలరోజుల్లోనే టైలరింగ్ శిక్షణలో లబ్దిదారులు ప్రతిభ కనబరుస్తున్నారని తెలియజేశారు. అనంతరం లబ్దిదారులకు యూనిఫాంను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిపిఎం నరసమ్మ, డిపిఎం ఐపి హజరత్, ఆర్ శెట్టి ట్రైనర్ రమేష్, ఏపిఎం వెంకట్రామిరెడ్డి, విఓఏలు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ పై అవగాహన



శక్తియాప్‌పై అవగాహన కల్పిస్తున్న సీఐ గౌతమి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** శక్తి యాప్‌పై, టోల్ ఫ్రీ నంబర్లపై పోలీస్ సిబ్బంది ప్రజలకు అవగాహన నిర్వహించినట్లు జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు. నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా శక్తి బృందాలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని మేఘనా కోచింగ్ సెంటర్, జీవీమాల్‌లను మహిళా పోలీస్ స్టేషన్ సీఐ జయరాములు, తాలుకా ఎస్ఐ ధనమ్మ, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ గౌతమి, శక్తి యాప్ రిజిస్ట్రేషన్ ప్రయోజనాలపై మహిళలకు వివరించారు. ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరిగే అఘాయిత్యాలు, సైబర్ నేరాల సమయంలో టోల్ ఫ్రీ నంబర్లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. సెల్ ఫోన్‌లలో తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింకులను క్లిక్ చేయరాదని సూచించారు.

## ప్రభుత్వాలు మారినా ప్రారంభానికి నోచుకోని రైతుబజార్

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వాలు ఎన్ని మారినా రైతుబజార్ ప్రారంభానికి నోచుకోవడం లేదని కెవిపిఎస్ 32వ వార్డు అధ్యక్షులు రామాంజనేయులు మండిపడ్డారు. కెవిపిఎస్ ఆద్వర్యంలో మంగళవారం రైతుబజార్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 32వ వార్డు ముజఫర్ నగర్, గంగావతి నగర్ ప్రాంతాల్లో రైతుబజార్ ఏర్పాటు కోసం 2017 టిడిపి ప్రభుత్వ హయాంలో రైతుబజార్ నిర్మాణానికి శిలాఫలకాన్ని ప్రతిష్టించారని అయితే నేటికి రైతుబజార్ ప్రారంభానికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు బజార్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యేలు, నగరపాలక సంస్థ అధికారులు, వ్యవసాయ మార్కెట్‌యార్డు జాయింట్ డైరెక్టర్ , ఏడిఎం, మార్కెట్‌యార్డు కార్యదర్శులను కలిసి విన్న వించినట్లు చెప్పారు. రైతు బజార్ పూర్తయి దాదాపు 8నెలలు కావస్తున్నా ఇంతవరకు ప్రారంభానికి నోచుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికా రులు స్పందించి రైతుబజార్‌ను తక్షణమే ప్రారంభించాలని కోరారు. కెవిపిఎస్ నాయకులు బీసన్న, మహేష్, రాజు, చిట్టిబాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకులు

# శంకర భగవత్పాదుల జయంతి వేడుకలు ప్రారంభం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** వైశాఖ శుద్ధ పంచమి జగద్గురువు శ్రీ ఆదిశంకరాచార్యుల జయంతి సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆళ్ళగడ్డ పట్టణం మల్లిఖార్జున శాస్త్రి వీధిలోని శ్రీ ఆదిశంకరాచార్య మందిరం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా



మాట్లాడుతున్న వక్తలు

శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల పాటు ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజనలు,మే 2వతేది శుక్రవారం శ్రీ ఆదిశంకరాచార్య జయంతి సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో పాటు ప్రముఖ సంస్కృత పండితులు డాక్టర్ దివి హయగ్రీ వాచార్యులచే శంకర వైభవంపై ధార్మిక ప్రవచనం తదితర కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమాలు ప్రారంభం సందర్భంగా మొదటిరోజు భక్తితత్త్వం పై విశ్రాంత జిల్లా న్యాయమూర్తి కాశీభట్ల శివప్రసాద్ ప్రవచించారు. జిల్లా ధర్మప్రచార మండలి సభ్యులు టి.వి.వీరాంజనేయరావు, జాతీయ సాహిత్య పరిషత్ జిల్లా సమన్వయకర్త సి.రామకృష్ణ, శ్రీ ఆదిశంక రాచార్య మందిర నిర్వాహకులు కాశీభట్ల వెంకట విజయలక్ష్మి, అడ్వకేట్ సాయి స్వరూప్, సత్య ప్రసాదు, శ్రీకాంత్ రెడ్డి, శ్రీ ఆదిశంకర సేవా సత్సంగ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శిథిలావస్థ భవన పరిశీలన



పరిశీలిస్తున్న ఎంపీపీ,అధికారులు

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలోని పాత ఎంపీడీఓ కార్యాలయంలో శిథిలావస్థకు చేరిన భవనాన్ని ఎంపిపి వీరభద్రుడు,ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్‌లు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవనం పై కప్పు పెచ్చులూడి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందన్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి భవనాన్ని పడగొట్టి నూతన గదులు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పిఆర్ ఏఈ కొండా రెడ్డి,ఎంసీఓ రాజ్‌కుమార్,శ్రీనివాసులు,రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ డిపోలో డయల్ యువర్ డిఎం

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ఆళ్లగడ్డ ఆర్టీసి డిపోలో మంగళవారం డయల్ యువర్ డి.ఎం కార్య క్రమాన్ని అధికారులు నిర్వహించారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మొబైల్ ఫోన్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను అధికారులు స్వీకరిం చారు. ఉయ్యాలవాడ మండలం చిన్న ఎమ్మనూరు గ్రామం నుండి నొస్సం మీదుగా జమ్మ లమడుగుకు గతంలో ఆళ్లగడ్డ డిపో నుండి నడుపు తు తొలగించిన ఆర్టీసీ బస్సు సర్వీసును పునరుద్ధరించాలని ఒక ప్రయాణికుడు అధికారుల దృష్టికి తీసుకొని రాగా ఉన్నతాధి కారులకు నివేదిక పంపి చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ అధికారులు హామీ ఇచ్చారు.



డి ఎం. శ్రీనివాసులు

# ప్రణాళికతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం

**-మండల అధికారుల సమీక్షా సమావేశంలో ప్రత్యేకధికారి రంగనాథ్ రావు**



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకధికారి రంగనాథ్ రావు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** ప్రణాళిక బద్ధంగా మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపించాలని మండల ప్రత్యేకాధికారి రంగనాథ్ రావు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలంలో మలివిడత అభివృద్ధి పనులకు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. అదే విధంగా ఇంతవరకు జరిగిన అభివృద్ధి పనులపై సమీక్షించారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటీ అవసరాలు తీర్చాలని ఆర్డబ్లీవ్ఎస్ అధికారులకు సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యంపై చర్యలు తీసుకోవాలని సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలనీ సూచించారు. ఉపాధి హామీ ద్వారా జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి పని కల్పించాలన్నారు, వలసలు నీవారించాలన్నారు. ప్రభుత్వ సర్వేలను త్వరగతిన పూర్తిచేయాలన్నారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రంగనాథ్ రావు, ఎంపీడీఓ రాణెమ్మ, ఈఓఆర్డి ఈశ్వరయ్య స్వామి,ఆర్డబ్లీవ్ఎస్ ఏఈ గోనెనాయక్,పిఆర్ ఏఈ. ప్రకాష్, హౌసింగ్ అధికారులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కాలువలోకి దూసుకెళ్ళిన ఆర్టీసీ బస్సు



మురుగు కాలువలోకి దూసుకెళ్ళిన ఆర్టీసి బస్సు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు పట్టణంకు ఆర్టీసీ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రయాణీకులను ఎక్కించుకొని మంగళ వారం ఉదయం కొస్గి వైపునకు బయలు దేరగా పెద్దకడుబూరు మండలం పరిధిలోని కంభళదిన్నే గ్రామా నికి చేరుకొనే సమయంలో బస్సు అదుపు తప్పి డ్రైనేజీ కాలువలోకి దూసుకెళ్ళిందని గ్రామ స్తులు తెలిపారు. అయితే మురుగు కాలువలో చిక్కుకున్న ఆర్టీసీ బస్సును గ్రామస్తులు అందరు కలిసి బస్సును రోడ్డుపైకి తీసుకో రావడం జరిగిందని వారు తెలిపారు. అలాగే కంభళదిన్నే గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు ఇరుకుగా ఉన్నందున వాహనాలు రాకపోకలు వల్ల ఆర్టీసీ బస్సు మురుగు కాలువలో దూసుకెళ్ళిందని స్థానిక ప్రజలు తెలిపారు. బస్సులో ఉన్న ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదం జరగలేదని గ్రామస్తులు తెలిపారు.

# ఇరువైపులా సర్వీస్ రోడ్ ఏర్పాటు చేయాలి..ఎంపీ బైరెడ్డి శబరికి వినతి

**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండల పరిధిలోని రుద్రవరం గ్రామంలో కర్నూలు అమరావతి జాతీయ రహదారి 340 సి నిర్మాణం పనులు జరుగుతున్నాయి. గ్రామంలో అండర్పాస్ వంతెన నిర్మాణం చేపడుతున్నారు. అయితే కేవలం ఒక పక్కనే రోడ్డు వేస్తూ వెళ్తున్నారని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నిర్మాణం చేపడుతున్న కంపెనీ యజమానులకు భూసేకరణ



ఎంపికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

జరిగిన వాటి వైపు వెళ్లకుండా భూ సేకరణ జరగని స్థలాల వైపు వెళ్తున్నారని ఏమైనా అడుగుతే పిఎస్కే కంపెనీ యజమానులు భయపెడుతున్నారని ఎంపీ దృష్టికి తీసుకు వెళ్లారు ఎంపీ శబరి నేషనల్ హైవే అధికారులు మరియు నిర్మాణం చేపడుతు న్న కంపెనీ యాజమాన్యంతో అక్కడి నుండే ఫోన్ లో మాట్లాడారు భూసేకరణ జరిగిన భూములు మాత్రమే తీసుకోవాలని మిగతా వారిని బెదిరింపుల గురిచేస్తే ఊరుకునేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్య ఏదైనా ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలి దౌర్జన్యంచేస్తేతగదని హెచ్చరించారు.

## సుంకలమ్మ అవ్వను దర్శించుకున్న ప్రతాపరెడ్డి , ప్రహల్లాద రెడ్డి కుటుంబ సభ్యులు

**తుగ్గలి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన తుగ్గలి ఎస్సీ కాలనీలో నూతనంగా నేర్పించిన సుంకులమ్మ అవ్వ దేవాలయంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే దివంగత నేత తమ్మారెడ్డి, దివంగత నాయకులు ప్రతాపరెడ్డి,ప్రహల్లాదరెడ్డి, కుటుంబ సభ్యులు మంగళవారము దర్శించుకున్నారు. ఆలయ అధికారులు వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేపట్టారు. అదే విధంగా మారెమ్మ దేవాలయంలో కూడా వారి కుటుంబ సభ్యులు స్వామివారిని పూజించుకున్నారు. అనంతరం ఆలయ పూజారులు వారిని సన్మానించారు. ఈ కార్యక్ర మంలో పత్తికొండ నియోజకవర్గం ఐటి వింగ్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



# కిషోర వికాసం పై స్పెషల్ సమ్మర్ క్యాంపెయిన్



మాట్లాడుతున్న సూపర్ వైజర్ ప్రభాకరమ్మ

**దొర్నిపాడు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన దొర్నిపాడు మండల పరిషత్ కార్యాలయం నందు ఐ సిడియస్ సూపర్ వైజర్ ప్రభాకరమ్మా ఆధ్వర్యంలో ఏ ఎన్ ఎం. ఆశ వర్కర్స్, అంగన్వాడీ కార్యకర్తలు గ్రామైక్య సంఘ సభ్యులకు కిషోరవికాసం స్పెషల్ సమ్మర్ క్యాంపీన్ అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిషోరివికాసం బాలికల బంగారు భవిష్యత్ కు పునాది వేస్తుందని ఉజ్వల ఆరోగ్యకరమైన సాధికారత దిశగా వేసే అడుగుకు సమిష్టి కృషితో చేయూత నిద్దామని ఆమె తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం. స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో 11-18ఏళ్ల బాలికల విద్య ఆరోగ్యం భద్రత మెరుగుపరచడం కార్యక్రమం ఉద్దేశం అని అందుకు ప్రతి గ్రామంలో బాలిక సంఘాలు ఏర్పాటు చేసి అవగాహనా కల్పించడం తో పాటు సమస్యల పరిస్కారనికి కృషి చేయనున్నట్టు ఆమె తెలిపారు బాలికల్లో ఆత్మరక్షణ శిక్షణ శిభీరాలు ఏర్పాటు చేయడం డిజిటల్ భద్రత సైబర్ క్రైమ్ ఆన్లైన్ వేదిక లపై జాగ్రర్తగా ఉండేలా అవగాహనా కల్పించనున్నట్టు ఆమె తెలిపారు ఈ కార్యక్రమం లో ఐ సి డి ఎస్ సూపర్ వైజర్ ప్రభాకరమ్మా ఏ ఎన్ ఎం లు ఆశలు అంగన్వాడీ కార్యకర్తలు మహిళా పోలీసులు గ్రామ ఐక్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ సచివాలయ కన్వీనర్ కుమారి కుటుంబాన్ని ఆదుకుంటాం

**మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి**



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి మండలం, మద్దూరు గ్రామంలో బ్లడ్ క్యాన్సర్తో భాదపడుతూ సోమవారం మృతి చెందిన వైఎస్సార్సిపి సీనియర్ నాయకుడు కొత్తమాసి సాల్మన్ సతిమణి, సచివాలయ మాజీ కన్వీనర్, వైఎస్సార్సిపి ఎస్సి విభాగ నాయకురాలు కొత్తమాసి కుమారి కుటుంబాన్ని అన్నీ విధాల ఆధుకుంటామని ఆళ్ళగడ్డ వైఎస్సార్సిపి మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం కొన్ని రోజులుగా బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో భాదపడుతూ హైదరాబాదు పట్టణంలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పోందుతూ సోమవారం మృతి చెందిన కొత్తమాసి కుమారి(45) మృత దేహన్ని సం దర్శించి పూలమాల వేసి నివాళులర్పించి, ఆమె కుటుంబ సభ్యులనులి ఓదార్చి, ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తమాసి కుమారి బ్లడ్ క్యాన్సర్ బారిన పడి కోలుకోలేక మృతి చెందడం బాధాకరమని, పార్టీకి తీరని లోట న్నారు. ఆమె కుటుంబాన్ని అన్నీ విధాలా ఆదుకోని, సహయ సహాకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మృతురాలు కుమారికి భర్త సల్మన్, ఇద్దరు కమార్తెలు, ఒక కుమారుడున్నా డు. ఈ కార్యక్రమంలో ఆయన వేంట రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి వెంకటరమణ, ఎంపీపీ వీరభద్రుడు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు జి.గణేష్రెడ్డి, సర్పంచ్ రేనాటి బాలీశ్వరరెడ్డి, మాజి సోసైటి అధ్యక్షుడు దస్తగిరి, మాజి సర్పంచ్ రమణారెడ్డి, స్థానిక నాయకులు మాబుషరీఫ్, శివకుమార్, జమాల్వలి, నాగేశ్వరరావు, శ్రీనివాసులరెడ్డి తదితరులున్నారు.

# ఆపదలో ఉన్న కార్యకర్తలకు టీడీపీ అండ

**23వ వార్డులో సభ్యత్వం కార్డులు పంపిణీ**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ఆపదలో ఉన్న కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచే పార్టీ తెలుగుదేశం పార్టీ అని టీడీపీ 23వ వార్డు ఇంచార్జి, అధ్యక్షులు సోమల గూడూరు మహబూబ్ బాషా పేర్కొన్నారు. ఎమ్మెల్యే బీవీ. జయ నాగేశ్వరరెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం 23వ వార్డులో నమోదు చేసుకున్న టీడీపీ సభ్యత్వం కార్డులను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహబూబ్ బాషా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం నమోదుతో కార్యకర్తలకు ఆర్థిక భరోసా చేకూరుతుందన్నారు. పార్టీ సభ్యత్వం ఉన్న కుటుంబంలో దురదృష్టవశాత్తు కుటుంబ పెద్ద దిక్కును కోల్పోతే రూ. 5 లక్షల బీమా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కమిటీ నాయకులు గొల్ల మద్దిలేటి, భీమన్న, విశ్వనాథ్, ఏ .హరి చాకలి. రామలింగడు, బాలు, తదితరులు పాల్గొన్నారు.



సభ్యత్వం నమోదు కార్డులను పంపిణీ చేస్తున్న దృశ్యం

## ఐటిఐ నందు ప్రవేశాలకు ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :**
నంద్యాల ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో ప్రవేశములకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి ప్రసాద్ తెలిపారు. నంద్యాల ప్రభుత్వ ఐటీఐలో చేరదలుచుకున్న విద్యార్థినీ, విద్యార్థులు ఏప్రిల్ 29వ తేదీ నుంచి మే 24వ తేదీ సాయంత్రం 5 గంటలవరకు ఐటీఐ.ఏపీ.జీవోవీ.ఐఎన్ అనే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు. వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఏప్రిల్ 29వ తేదీ నుంచి మే 26 సాయంత్రం 5 గంటల లోపు నంద్యాల ప్రభుత్వ ఐటీఐ నందు తమ సర్టిఫికేట్లు వెరిఫికేటషన్ చేసుకోవాలని తెలిపారు. సర్టిఫికేట్ల వెరిఫికేషన్ చేయించుకున్న విద్యార్థులు జూన్ 2వ తేదీ నుంచి జూన్ 10 వ తేదీలలో డోన్ ప్రభుత్వ ఐటీఐలో జరిగే కౌన్సిలింగ్‌నకు విద్యార్థులు తమ ఓరిజినల్ సర్టిఫికేట్లతో హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు. ఐటీఐ విద్యార్హతతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల యందు అనేక ఉద్యోగ అవకాశాలు కలవని తెలిపారు. 10వ తగరతి పాస్, పెయిల్ అయిన విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొగలరు. ఒక సంవత్సరం కోర్సు మెకానిక్ డీజల్, వెల్డర్, రెండు సంవత్సరాల కోర్సులు డ్రాఫ్ట్స్ మెన్ సివిల్, ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, రెఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ టెక్ కోర్సులు కలవని, మరింత వివరాలకు 9866022452, 9666712370, 95812 55243 నంబర్లకు సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

## లక్ష్మీ తాండలో ఘనంగా మారెమ్మ దేవర ఉత్సవాలు..

**హాజరైన మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి**



**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** తుగ్గలి మండలం పరిధిలోని లక్ష్మీ తండాలో మంగళవారము మారెమ్మ దేవర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండి సాయంత్రం దాకా మారెమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. దేవర ఉత్సవం సందర్భంగా గ్రామంలో శాంతి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి తప్పకుండా మాజీ శాసనసభ్యులు శ్రీదేవి హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రామచంద్రారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నగేష్ యాదవ్, జడ్పిటిసి పులికొండ నాయక్, మాజీ జెడ్పిటిసి నారాయణ నాయక్, మాజీ ఎంపీపీ ఎర్ర నాగప్ప, మండల పరిషత్ కో ఆప్షన్స్ సభ్యులు చాంద్ భాష, స్థానిక నాయకులు వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదంతోనే ఆరోగ్యం



వైద్య సేవలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్:** ఎమ్మిగనూరు మండలం కోటేకల్లు గ్రామంలో వెలసిన శ్రీ కనమ దొడ్డయ్య స్వామి వారి దేవాలయం, శ్రీ సద్గురు భీమార్య స్వామి వారి మఠంలో మంగళవారం పీఠాధిపతి శ్రీ హేమలతమ్మ ఆధ్వర్యంలో ఆయుర్వేద ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మఠానికి చెందిన డాక్టర్ శరత్ కుమార్, కర్ణాటక నుండి వచ్చిన బిఏఎంఎస్ వారి మిత్ర బృందంచే ఉచిత ఆరోగ్య శిబిరంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పాల్గొని డాక్టర్ల పర్యవేక్షణలో ఆయుర్వేద ఆరోగ్య శిబిరం విజయవంతంగా చేశారు. ముఖ్యంగా మోకాళ్ల నొప్పులు షుగరు బిపి మొదలైన సాధారణ, దీర్ఘకాలిక వ్యాధులపై వైద్యులు సలహాలు అందించారు. వాటికి సంబంధించిన ఆయుర్వేద ఔషధాలు ఉచితంగా అందజేసినట్లు వారు తెలిపారు.

## గ్రంథాలయంలో సమ్మర్ ఒరియాంటేషన్ ప్రోగ్రాం




**దొర్నిపాడు,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రంథాలయం నందు సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాంలో భాగంగా రెండవరోజు గ్రంథాలయ అధికారి ఎస్ అఖిల బేగం ఆధ్వర్యంలో విద్యార్థులకు కథలు చెప్పడం రచయితల సందేశాల గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ సందర్బంగా గ్రంథాలయ అధికారి అఖిల బేగం మాట్లాడుతూ విద్యార్థుల తల్లితండ్రులు ఈ సమ్మర్ ఓరియంటేషన్ ప్రోగ్రాం కు విద్యార్థులను పంపించి అనేక రకా లైన సృజనత్మాకత పాటు జ్ఞానాన్ని అభివృద్ధి చేసుకునేలా ఈ సమ్మర్ ప్రోగ్రాం ను నిర్వహించడం జరుగుతుంది అని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి అఖిల బేగం విద్యార్థిని విద్యార్థులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## దాడి చేసిన కేసులో వ్యక్తి అరెస్టు

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :**
ఈనెల 6 వ తేదీన చిన్న కడుబూరు గ్రామానికి చెందిన బోయచింతకుంట రామకృష్ణ ను కట్టేతో కొట్టి గాయ పరిచినాడని అప్పట్లో పెద్దకడుబూరు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఈరోజున అనగా మంగళవారం అదే గ్రామానికి చెందిన నిందితుడైనబోయ బంగి అంజినేయులు అనే వ్యక్తి చిన్నకడుబూరు గ్రామానికి సమీపంలో ఉన్న వాటర్ ట్యాంక్ వద్ద పోలీసులు అరెస్టు చేసి అదోని సెకండ్ అడిషనల్ జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు పోలీసులుముద్దాయిని హజరు పరచగా మేజిస్ట్రేట్ 14రోజుల వరకు రిమాండ్ విధించినట్లు ఎస్ఐ నిరంజన్ రెడ్డి మంగళ వారం విలేకరులకు తెలిపారు.

## శ్రీ చౌడేశ్వరీ అమ్మవారికి రూ.19లక్షలు ఆదాయం



హుండీ లెక్కింపు నిర్వహిస్తున్న దృశ్యం

**బనగానపల్లెరూరల్,న్యూస్:** నందవరం చౌడేశ్వరీ అమ్మవారి దేవస్థానం నందు మంగళవారంనాడు హుండీ లెక్కింపును నిర్వహించారు. మార్చి 11వ తేదీ నుండి ఏప్రిల్ 29వ తేదీ వరకు భక్తులు కానుకల రూపంలో సమర్పించిన హుండీ ఆదాయం 19లక్షల 84వేల785రూపాయలు కాగా 48గ్రాముల 200మిల్లీలు బంగారం, 3కేజీల150గ్రాముల వెండి కానుకల రూపంలో అమ్మవారికి వచ్చాయని ఆలయ కార్యనిర్వహణ అధికారి కామేశ్వరమ్మ తెలిపారు. అలాగే అమ్మవారి ఆలయంలో తలనీలాలు చెప్పులస్టాండు కోసం జరిగిన వేలం పాట నందు పాటదారులు ఎవ్వరూ ముందుకు రానందున మే 2వ తేదీన ఈ వేలం పాటలు జరుగుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షణ అధికారి భరత్, గ్రామ పెద్దలు, భక్తులు హాజరయ్యారు.

## మహిళల భవిష్యత్తుకై కిషోర వికాసం

**– బాల్య వివాహాల నిర్మూలనకై ఉద్యమించాలి**



మాట్లాడుతున్న ఏపీఎం తిరుపాల్‌రెడ్డి,పాల్గొన్న అంగన్‌వాడీలు, మహిళా పోలీసులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తూ మహిళల భవిష్యత్తుకు పాటుపడాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ తోట కవిత, ఎంపీహెచ్ఈవో హుస్సేన్‌రెడ్డి, ఏపీఎం తిరుపాల్‌రెడ్డిలు పేర్కొన్నారు. బుక్కాపురం గ్రామంలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం కిషోర వికాసం, స్పెషల్ సమ్మర్ క్యాంపైన్‌పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అంగన్‌వాడీ టీచర్లకు, మహిళా పోలీసులకు పలు సూచనలు, సలహాలు చేశారు. కిషోర బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరిస్తూ వారి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్ళి బాల్య వివాహాలపై అవగాహన కల్పిస్తూ, బాల్య వివాహాలు చేసుకుంటే చిన్న పిల్లల్లో కలిగే ఆరోగ్య సమస్యలను వివరిస్తూ ప్రజలకు చైతన్య పరచాలని అన్నారు. అలాగే ఫైనాన్స్ మేనేజ్‌మెంట్, బ్యాంక్ అకౌంట్, పొదుపు ఏలా చేసుకోవాలి అన్న అంశాలపై వివరించారు. ఆరోగ్యాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచించారు.

## పండ్ల తోటల పెంపకంపై అవగాహన కల్పించాలి – ఎంపీడీవో



మాట్లాడుతున్న ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చిన్న, సన్నకారు 5 ఎకరాల లోపు రైతులకు 2025 –2026 ఆర్థిక సంవత్సరంలో పండ్ల తోటల పెంపకంపై అవగాహన కల్పించాలని క్షేత్ర సహాయకులకు, టెక్నికల్ అసిస్టెంట్లకు, అగ్రికల్చర్, హార్టికల్చర్ అసిస్టెంట్లకు ఎంపీడీవో మధుసూదన్‌రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి, సపోటా, చీని, నేరేడు, జామ, తైవాన్, అంజీర,నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్స్, మల్లె సాగు, గులాబీ సాగు, మునగ, దానిమ్మ, అయిల్పామ్, తదితర పంటలకు అవకాశం కలదని అన్నారు. ఆసక్తి గల రైతులు గ్రామంలో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్‌లను, అగ్రికల్చర్, హార్టికల్చర్ సిబ్బందిని కానీ, ఉపాధి హామీ కార్యాలయంలో గానీ సంప్రదించాలని రైతులను కోరారు. ఏపీవో, ఈసీ, క్షేత్ర సమాయ సిబ్బంది పాల్గొన్నారు.

## శాశ్వత లోక్‌అదాలత్‌లలో కేసులు సత్వర పరిష్కారం

**కల్లూరు, మేజర్‌న్యూస్ :**
ప్రజా వినియోగ సేవలకు సంబంధించి ఏవైన కేసులు ఉంటే శాశ్వత లోక్ అదాలత్‌ను సంప్రదించి ఒక్కరూపాయి కూడా ఖర్చు పెట్టకుండ సత్వరంగా పరిష్కరించుకోవచ్చని శాశ్వత లోక్‌అదాలత్ అధ్యక్షులు వెంకట హరినాథ్ అన్నారు. మంగళవారం వెల్దుర్తి మండలం పి లక్ష్మీదేవి(వాది) ఆమె కుటుంటానికి సంబంధించిన కేసును పరిష్కరించినట్లు తెలిపారు. వైఎస్సార్ భీమా వాదికి అందచేయడంలో ప్రతివాదుల నిర్లక్ష్య వైఖరి మరియు సేవాలోపం ఉన్నందున ఈ అథారిటీ ముందు పిటిషన్ దాఖలు చేశారు. శాశ్వత లోక్ అదాలత్ వాది యొక్క అభ్యర్థనను స్వీకరించి ప్రతివాదిలకి నోటీసులు ఇచ్చి ఇరు పార్టీలకు ఆమోదయోగ్యమైనటువంటి పరిష్కారాన్ని సూచించారు. ప్రతివాదులు వైఎస్సార్ భీమా పథకం కింద వాదికి పాలసీ హామీ మొత్తం రూ.5లక్షలను ఏడాదికి 7.5వడ్డీతో, క్లెయిమ్ తిరస్కరణ తేదీ అయిన 16-10-2023నుండి చెల్లింపు తేదీ వరకు చెల్లించవలసిందిగా శాశ్వత లోక్ అదాలత్ అవార్డు మంజూరు చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు టి శివశంకర్‌రెడ్డి, డి రాజుబాబు, ఎంఎల్ శ్రీనివాసరెడ్డి, గురు శంకరయ్య, ఎన్ ఇసయ్య, న్యాయవాదులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం

**డోన్, మేజర్‌న్యూస్:**
మండల పరిధిలోని జగదూర్తి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఇండస్ట్రీయల్ పార్క్ ఏర్పాటు చేస్తున్నందున వెల్దుర్తి 33కెవి ఫీడర్ లైన్ షిఫ్ట్ కారణంగా 30వ తేది బుదవారం ఉదయం 7:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు జగదూర్తి సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు మరియు ఇండస్ట్రీయల్‌కు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని డోన్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేంద్ర మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగదూర్తి సబ్ స్టేషన్ పరిధిలో గల రైతులకు సరఫరా చేయవలసిన త్రీఫేస్ విద్యుత్ రాత్రి 3:00 గంటల నుంచి ఉదయం 7:00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 3:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సరఫరా ఇవ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా డోన్ పట్టణం నందు స్టేట్ బ్యాంక్ దగ్గర నూతన 11కెవి విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నందున ఇందిరానగర్, తారకరామనగర్, కంభాలపాడు రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, కావున విద్యుత్ సరఫరాలో జరిగే అంతరాయానికి రైతులు, ప్రజలు, విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## లింగినేని దొడ్డిలో ఉపాధి పనులు తనిఖీ

**తుగ్గలి ,మేజర్ న్యూస్ :** తుగ్గలి మండలం పరిధిలోనిలింగినేని దొడ్డిలో జరుగుచున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులను ఏపీఓ వెంకటేశ్వర్లు మంగళవారము తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏపీఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం పనులలో ఎలాంటి అవినీతి అక్రమాలు జరగకుండా టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు చూడాలన్నారు. ఏదైనా అవినీతి అక్రమాలు జరిగితే సిబ్బందిపై చర్యలు తప్ప ఉన్నారు. గ్రామాలలో వలసలను నివారించడానికి జాతియ ఉపాధి హామీ పథకం పనులను ఏర్పాటు చేశారన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ ఈ పనులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. టెక్నికల్ అసిస్టెంట్ శాంతిరాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ రాము తదితరులు పాల్గొన్నారు.



సూర్య





- రికార్డులు సక్రమంగా నిర్వర్తించని పంచాయతీ కార్యదర్శి
- తప్పుల తడకగా సమాచారమిచ్చిన హక్కు పంచాయతీ కార్యదర్శి
- పంచాయతీ కార్యదర్శి మహేష్‌పై డిఎల్‌పిఓ ఆగ్రహం
- విచారణ నివేదికను జిల్లా అధికారులకు పంపిస్తాం

# రచ్చుమర్రి అభివృద్ధి పనుల అక్రమాలపై విచారణ

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామానికి చెందిన విజయ్ కుమార్ అనే వ్యక్తి గ్రామ పంచాయతీలో నిధులు తప్పుదారి పట్టించి ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు విన్నవించారు. ఇందులో భాగంగా మంగళవారం డిఎల్‌పిఓ నూర్జాహాన్ స్థానిక గ్రామ సచివాలయంలో అభివృద్ధి పనుల అక్రమాలు, పంచాయతీ కార్యదర్శి మహేష్‌పై విచారణ చేపట్టారు. సమాచార హక్కు చట్టం కింద రచ్చుమర్రి గ్రామ పంచాయతీ యొక్క నిధుల వినియోగం సంబంధించిన వివరాలను కోరారని గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్ సమాచారం ఆలస్యంగా ఇవ్వడం జరిగిందని, అయితే తప్పుడు సమాచారం ఇచ్చారని 2019నుండి పంచాయతీ అధికారులు తీవ్ర స్థాయిలో నిధులను తప్పుదారి పట్టించి ఆర్థిక నేరాలకు పాల్పడ్డారని ఆరోపించారు. జరిగిన ప్రతి పనిపై రికార్డును ప్రత్యేక అధికారి వారిని నియమించి విచారణ జరిపించి, ఆర్థిక నేరాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ, జిల్లా పంచాయతీ అధికారి ఆదోని డివిజన్ వారికి పంపుతూ, సమగ్ర విచారణ జరిపి నివేదికను ఇవ్వాలని జిల్లా అధికారులు ఆదేశించారని డిఎల్‌పిఓ నూర్జాహాన్ తెలిపారు. పై విషయమై రచ్చుమర్రి పంచాయతీ కార్యదర్శి మహేష్‌పై మంగళవారం గ్రామ సచివాలయంలో ఫోరం ఫర్ ఆర్టీఐ కర్నూలు జిల్లా లీగల్‌సెల్ కన్వీనర్ విజయ్‌కుమార్ సమక్షంలో విచారణ చేపట్టారు. ఇందులో భాగంగా,2019 నుండి నేటి వరకు జరిగిన అభివృద్ధి పనులపై ఒక్కొక్కరు పరిశీలించగా, పంచాయతీ కార్యదర్శి మహేష్ ఇచ్చిన సమాచారంపై డిఎల్‌పిఓ నూర్జాహాన్ తీరా అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల పట్ల పంచాయతీ రికార్డులను సరిగా నిర్వహించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలా చోట్ల గ్రామంలో డ్రైనేజీ మరుగు వ్యవస్థ సరిగా లేదని డిఎల్‌పిఓ దృష్టికి తె చ్చారు. అందుకు ఆమె స్పందించి 15రోజులకు ఒకసారి మేనేజర్‌ను శుభ్రంగా ఉంచాలని ఇంచార్జీ పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్‌ను ఆదేశించారు. విచారణలోభాగంగా విలేకరులు ఆమెను ప్రశ్నించగా, పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన సమాచారం రికార్డులో ఉన్న సమాచారం కొంతమేరకు సరిగా లేదని తమ దృష్టికి వచ్చిందని, పంచాయతీ కార్యదర్శి మహేష్‌పై ఉన్నత అధికారులకు పూర్తి నివేదిక సమర్పిస్తానని తెలిపారు. పంచాయతీ కార్యదర్శిపై డిఎల్‌పిఓ నూర్జాహాన్ ఆగ్రహం వ్యక్తం చే స్తూ, పద్ధతి మార్చుకోకపోతే ఇబ్బందులు పడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఏది ఏమైనా అభివృద్ధి పనులపై తప్పుడు సమాచారం ఇచ్చిన మహేష్‌పై ఏలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి. ఈ విచారణలో ఈఓఆర్‌డి ప్రభావతి, ఫోరంఫర్ ఆర్‌టిఐ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎల్లప్ప, పంచాయతీ కార్యదర్శి మహేష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ, సర్పంచ్ సుజాత, గ్రామస్థులు హుసేని, యాగంటి ఈరన్న, సాగునీటి సంఘం అధ్యక్షులు వెంకట్ రాముడు, బండ్రాళ్ల నరసింహులు, కురువ రఘు, బంగారయ్య, మోడల్ స్కూలు హైస్కూలు చైర్మన్ వెంకటేష్, చిదానంద, జనసేన ఏసేబులు పాల్గొన్నారు. నవంబరులో అడిగిన సమాచారం ఇంతవరకు తనకు ఇవ్వలేదని విజయ్ కుమార్ బిఎల్‌పిఓను కోరగా, ఇప్పటికే ఆలస్యమైందని ఐదురోజుల లోపల కుమార్ అడిగిన సమాచారాన్ని ఇవ్వాలని ఇంచార్జీ పంచాయతీ కార్యదర్శి వేణుగోపాల్‌ను ఆదేశించారు. ఇవ్వనిపక్షంలో శాఖ పరమైన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు.

## జిల్లాలో 29 యూనిట్లకు రూ.4.50 కోట్ల మేర
# రాయితీలు మంజూరు



జిల్లా పరిశ్రమల శాఖ అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సింగిల్ డెస్క్ విధానం కింద జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ రాజ కుమారి జిల్లా పరిశ్రమల కమిటీ సమావేశంలో అధికారులను ఆదేశించారు ఈసమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జవహర్‌బాబు, డిఆర్‌డిఏ పిడి శ్రీధర్‌రెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్, పరిశ్రమల శాఖ డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, ఎల్‌డిఎం రవీందర్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ కిషోర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ గత త్రైమాస కాలంలో వివిధ పరిశ్రమల స్థాపనకు 46 దరఖాస్తులు అందగా సింగిల్ డెస్క్ పోర్టల్ కింద 43 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేస్తూ ఆమోదం తెలిపారు. మిగిలిన మూడు దరఖాస్తులను నిర్దిష్ట గడువులోపు తగు చర్యలు తీసుకోవాలని పర్యావరణ పరిరక్షణ ఫ్యాక్టరీస్ అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కొరకు పెట్టుబడి రాయితీ, పావ లావడ్డీ, విద్యుత్ సేల్స్‌ట్యాక్స్, తదితర రాయితీల కింద జిల్లాలో ఉత్పాదన, సేవా రంగాల్లోని 29యూనిట్లకు మొత్తం రూ. 4.50కోట్ల విలువైన రాయితీ ప్రయోజనాలు మంజూరు చేశామన్నారు. పిఎం విశ్వకర్మ యోజన ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో 3179మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని పెండింగ్ ఉన్న 1800 దరఖాస్తులను కూడా స్టేజి 3కి తీసుకుని వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. స్కిల్ కాలేజి శిక్షణ, జాబ్ మేళాలు, పరిశ్రమలలో వివిధ శిక్షణల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈసమావేశంలో మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి మురళీమోహన్, పాలిటెక్నిక్ కళాశాల, ఐటీఐ కళాశాల, సీడ్ ఆఫ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యువత పోలీసులకు సహకరించాలి
### – జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



సైలెన్సర్లను రోడ్డు రోలర్‌తో తొక్కిస్తున్న దృశ్యం

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** యువకులు అధిక శబ్ధం చేసే బైక్ సైలెన్సర్స్ అమర్చుకోకుండ పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ అన్నారు. మంగళవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయం కొండారెడ్డి బురుజు దగ్గర అధిక శబ్ధం కలిగించే 120సైలెన్సర్స్‌ను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నగరంలో కొంతమంది యువకులు వారి యొక్క బైక్‌లకు అధిక శబ్ధం వచ్చే సైలెన్సర్స్ అమర్చుకుని అధిక శబ్ధం వచ్చేవిధంగా డ్రైవ్ చేయడంతో వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 120బైక్ సైలెన్సర్స్ సీజ్ చేయడం జరిగిందన్నారు. 80డెసిబల్స్ కంటే అధిక శబ్ధం చేస్తున్న బైక్‌లను సైంటిఫిక్ పద్ధతిలో నాయిస్ పొల్యూషన్ సామాగ్రిని ఉపయోగించి పట్టుకున్నామన్నారు. ఇటువంటివి పునరావృతమైతే ఆ వాహనదారులకు జరిమానాలు కూడా విధిస్తామన్నారు. వృద్దులు, రోగులు, చిన్నారులకు ఆకస్మికంగా అధిక శబ్ధాలు కలుగచేస్తే వారి ఆరోగ్యంపై చాలా పరిణామాలుంటాయన్నారు. అలాగే డీజెల అధిక శబ్ధంతో కూడా కొంతమంది అకస్మాత్తుగా గుండెపోటుతో చనిపోయిన సంఘటనలు చూస్తున్నామన్నారు. అధిక శబ్ధం చేసే సైలెన్సర్స్ వాహనదారులకు విక్రయించే షాపుల యజమానులు, వాటిని బిగించే మెకానిక్‌లపై కూడా దాడులు నిర్వహించి చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు రహదారి నియమ, నిబంధనలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, వన్‌టౌన్ సిఐ రామయ్యనాయుడు, టుటౌన్ సిఐ నాగరాజారావు, ఆర్‌ఐ నారాయణ, ట్రాఫిక్ ఆర్ ఎస్ఐ హుస్సేన్, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# సాగునీటి పన్ను వసూలుకు చర్యలు చేపట్టండి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**ఏళ్ళ తరబడి పేరుకునిపోయిన సాగునీటి పన్ను బకాయిల వసూళ్ళపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో సాగునీటి పన్ను వసూళ్లు, ఆయకట్టు స్థిరీకరణపై ఇరిగేషన్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్, డీఆర్వో రామునాయక్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాగునీటి కాలువల ద్వారా సాగుచేసిన భూములకు నీటిపారుదల రుసుం వసూళ్ళపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. కెసి కెనాల్ ద్వారా 1,62,854.46 ఎకరాలకు, ఎస్సార్‌బీసీ ద్వారా 1,53,034.8 ఎకరాలకు, తెలుగుగంగ ప్రాజెక్టు ద్వారా 1,28,246.73 ఎకరాలకు, మైలవరం రిజర్వాయర్ ద్వారా 740.21ఎకరాలకు, శివభాష్యం సాగర్ ప్రాజెక్టు ద్వారా 12,092 ఎకరాలకు, 104 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల ద్వారా



అధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

40,056.79 ఎకరాలకు నీరు అందించడం జరుగుతుందన్నారు. అందుకు గాను మాన్యువల్ ప్రకారం దాదాపు రూ. 20కోట్ల డిమాండ్ మేర సాగునీటి పన్ను వసూళ్లు చేయాల్సి ఉందన్నారు. జిల్లాలో ఉన్న 360 గ్రామాల నుంచి నీటి పన్ను వసూలు చేయడం జరుగుతోందని మిగిలిన 104గ్రామాలకు నీటి పన్ను వర్తించరాదన్న అంశంపై ఇరిగేషన్, రెవెన్యూ సిబ్బంది పునః పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే నీటి పన్ను కోసం 338 గ్రామాల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరిగిందని పెంఇంగ్ ఉన్న 24గ్రామాల వివరాలను కూడా బుధవారం సాయంత్రం లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఇరిగేషన్, రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు పాత బకాయిలు, 1431 ఫసిలి వరకు నీటిపన్ను మొత్తం దాదాపు 20కోట్లు లెక్కించడం జరిగిందని లెక్కించిన మొత్తాన్ని త్వరితగతిన వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిద్ధాపురం లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించి 21,300 ఎకరాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్‌ను ఆయకట్టు స్థిరీకరణ చేసేలా రెవెన్యూ, ఇరిగేషన్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈసమావేశంలో కర్నూలు, నంద్యాల జిల్లాల నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్లు రెడ్డి శేఖర్‌రెడ్డి, శివప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాయలు మగ్గేందుకు..
## హానికర పదార్థాలు వాడితే కఠిన చర్యలు
### – ఆహార భద్రత అధికారి కాశీం వలి , వెంకటరాముడు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పెరుగుతున్న ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పండ్ల వ్యాపారులు కాయలను తెచ్చి త్వరగా పండ్లుగా మారేందుకు హానికరమైన రసాయనాలను వినియోగిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆహార భద్రత అధికారులు కాశీం వలి, వెంకటరాముడులు అన్నారు. మంగళవారం ఆహార భద్రత అధికారులు మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబుతో కలిసి పండ్ల గోదాములను తనిఖీ చేశారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే, ప్రజల ఆరోగ్యాలకు హానిచేసే రసాయనాలను వాడరాదని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాయలు తెచ్చి త్వరగా పండ్లుగా మారేందుకు ప్రజలకు హానిచేసే రసాయనాలను వినియోగిస్తున్నట్లు సమాచారం ఉందని అలాంటి వాడితే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజలకు హానికలిగించే విధంగా పండ్ల వ్యాపారం చేస్తే ఎంతటివారైనా సహించేది లేదని హెచ్చరించారు. పట్టణంలోని పండ్ల గోదాములను తనిఖీ చేసి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వీరి వెంట మున్సిపల్ ఎఐ శాహీర్, సిబ్బంది పాల్గొన్నారు.

పండ్ల గోదాములను తనిఖీ చేస్తున్న ఆహార భద్రత అధికారులు కాశీం వలి, వెంకటరాముడు

